

ఇల్లంతకుంటలో ముసాయిదా జాబితాను పరిశీలిస్తున్న ఓటర్లు

ముసాయిదా ఓటరు జాబితా విడుదల

- జిల్లాలో ఓటర్లు 3.46 లక్షలు
- గత ఎన్నికల కంటే 33,726 మంది పెరుగుదల
- పురుషుల కంటే 10,860 మహిళా ఓట్లు అధికం
- గ్రామ పంచాయతీల వద్ద వార్డుల వారీగా జాబితా ప్రదర్శన
- 21 వరకు అభ్యంతరాల స్వీకరణ
- 28న తుది జాబితా
- అక్టోబరులో మూడు విడతలుగా ఎన్నికలకు కసరత్తు

(ఆంధ్రజ్యోతి సిరిసిల్ల)

పల్లెల్లో ఎన్నికల కోలాహలం మొదలైంది. గ్రామ పంచాయతీ పాలకవర్గాల గడువు ఫిబ్రవరితో ముగిసింది. ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో కార్యకలా పాలు కొనసాగుతున్నాయి. ఎన్నికలు ఎప్పుడెప్పుడా? అని ఎదురు చూస్తున్న ఆశావహుల్లో ఉత్సాహాన్ని నింపుతూ శుక్రవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఓటరు జాబితా ముసాయిదాను వెల్లడించింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా ఓటరు జాబితాను వెల్లడించారు. ఓటరు జాబితాపై 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. 18న జిల్లా స్థాయిలో, 19న మండల స్థాయిలో ఓటరు జాబితాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తారు. వచ్చిన అభ్యంతరాలను పరిష్కరించి ఈ నెల 28న తుదిజాబితాను వెల్లడించనున్నారు. ఓటరు జాబితా రావడంతో గ్రామాల్లో ఎన్నికల సందడికి ఊతమిచ్చినట్లుగా మారింది. ఆశావహులు మద్దతు కూడగట్టుకునే పనిలో పడ్డారు.

● జిల్లాలో 3.46 లక్షల ఓటర్లు

జిల్లాలో 255 గ్రామ పంచాయతీల పరిధిలోని 12 మండలాల్లో 3 లక్షల 46,220 మంది ఓటర్లు ఉన్నారు. 20 మంది జెండర్ ఓట్లు ఉండగా, పురుషులు 1,67,670 మంది, మహిళలు 1,78,530 మంది ఉన్నారు. గత 2019 ఎన్నికల కంటే ప్రస్తుతం ఓటర్లు 33,726 మంది పెరిగారు. గత ఎన్నికల్లో 3,12,494 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 1,52,942 మంది ఉండగా ఈ సారి 14,728 మంది పెరిగారు. మహిళలు 1,59,535 మంది ఉండగా ఈ సారి 18,935 మంది పెరిగారు.

• మహిళా ఓటర్లే అధికం

జిల్లాలో పల్లె ఓట్లలో కూడా మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. 3,46,220 మంది ఓటర్లు ఉండగా పురుషులు 1,67,670 మంది, మహిళలు 1,78,530 మంది ఉన్నారు. ఇందులో మహిళలు 10,860 మంది అధికంగా ఉన్నారు.

● జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు 2240 వార్డులు

జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు, 2240 వార్డులకు అక్టోబరులో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించే అవకాశం కనిపిస్తోంది. 2019లో జిల్లాలో మూడు విడతలుగా ఎన్నికలు నిర్వహించారు. 2019 ఎన్నికల సమయంలో జిల్లాలోని 255 గ్రామ పంచాయతీల్లో సర్పంచుల్లో 126 స్థానాలు జనరల్ కాగా 129 మహిళలకు, 115 జనరల్ స్థానాల్లో మహిళలకు 58 కాగా 57 జనరల్‌కు కేటాయించారు. 25 గిరిజనులకు ముందే రిజర్వ్ చేయగా ఆ స్థానాల్లో 13 మహిళలకు, 12 జనరల్ ఉన్నాయి. మరో 6 రిజర్వ్ స్థానాల్లో 3 మహిళలకు, 3 జనరల్‌కు కేటాయించారు. ఎస్సీలకు 52 కేటాయించగా 26 జనరల్ 26 మహిళలకు ఉన్నాయి. బీసీలకు 57 కేటాయంచగా మహిళలకు 29, జనరల్‌కు 28 ఉన్నాయి. ఈ సారి రిజర్వేషన్ల ప్రక్రియలో మార్పులు వస్తాయని భావిస్తున్నారు. 2018లో రూపొందించిన పంచాయతీరాజ్ చట్ట సవరణలో 34 శాతం నుంచి 23 శాతానికి బీసీ రిజర్వేషన్లు తగ్గించారు. దీనిపై హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ప్రస్తుతం 50 శాతం రిజర్వేషన్ల గరిష్ఠ పరిమితి ఉండడంతో బీసీలకు 23 శాతం రిజర్వేషన్లు ఉన్నాయి. 44 శాతం పోను మిగిలిన 6 శాతం బీసీలకు కేటాయిస్తారని భావిస్తున్నారు. బీసీలకు 6 శాతం కేటాయిస్తే ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్ల స్థానాలు మారనున్నాయి. రిజర్వేషన్లు ఏలా ఉండబోతున్నాయనే దానిపై ఆశావహుల్లో అసక్తినెలకొంది.

జిల్లాలో పురుషులు, మహిళల ఓట్లు

మండలం	పురుషులు	మహిళలు	మొత్తం
బోయినపల్లి	14681	15595	30276
చందుర్తి	13220	14394	27614
ఇల్లంతకుంట	19378	20498	39876
గంభీరావుపేట	17540	18631	36172
కోనరావుపేట	16795	17666	34461
ముస్తాబాద్	18529	19613	38142
రుద్రంగి	6230	7006	13243
తంగళ్లపల్లి	18372	19432	37804
వీర్నపల్లి	5713	5836	11549
వేములవాడ	8877	9296	18189
వేములవాడరూరల్	8914	9698	18612
ఎల్లారెడ్డిపేట	19417	20865	40282
మొత్తం	167670	178530	346220 (జెండర్ 20)

శాంతియుత వాతావరణంలో

గణేష్ నిమజ్జనోత్సవం నిర్వహించాలి



సిరిసిల్లలో నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనోత్సవాలను నిర్వహించు కోవాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మానేరు తీరంలో గణేష్ నమిజ్జనోత్సవాల ఏర్పాట్లను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝూ, ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, యువత అధికారుల సూచనలు, సలహాలను పాటించి సహకరించాలని కోరారు. నిర్ణీత సమయంలో గణేష్ నిమజ్జనం పూర్తి చేసుకోవాలన్నారు. నిమజ్జనం పూర్తి అయ్యేంత వరకు ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో గణేష్ నిమజ్జనం విజయవంతం చేయాలన్నారు. మత్స్యశాఖ, అగ్నిమాపక శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ కమిషనర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్ మాట్లాడుతూ నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణి, సిరిసిల్ల ఆర్డీవో రమేష్‌కుమార్, డీఎస్పీ చంద్రశేఖరెడ్డి, తహసీల్దార్ ఎండీ షరీఫ్ మొహియొద్దీన్, టీపీసీసీ సభ్యులు నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మహిళ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, ప్రధాన కార్యదర్శి కల్లూరి చందన, పట్టణ అధ్యక్షురాలు వెల్ముల స్వరూప, మాజీ కౌన్సిలర్లు ఆడెపు ప్రభాకర్, యెల్లె లక్ష్మినారాయణ, తంగళ్ల పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జలగం ప్రవీన్, ఎంపీటీసీ భైరినేని రాము, పీసీసీ మాజీ కార్యదర్శి నర్సయ్య పాల్గొన్నారు.

● సిరిసిల్ల పట్టణం సాయినగర్‌లోని శ్రీసాయి గణేష్ ఉత్సవ సమితి మండపంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, వినాయకుడికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండపం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం ప్రారంభిం చారు. ఆది శ్రీనివాస్‌తోపాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డిని సన్మానించారు మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్య క్షుడు బొప్ప దేవయ్య, కౌన్సిలర్లు భూక్య రెడ్యానాయక్, కల్లూరి రాజు నాయకులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: నిమజ్జన వేడకలలో పాల్గొనే మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు యువకులు జాగ్రత్త వహించాలని వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్ అన్నారు. వినాయక మండప నిర్వాహకులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వినాయక శోభాయాత్రకు ఆటంకం కలిగితే 100కు డయల్ చేయాలన్నారు. రూరల్ తహసీల్దార్ సుజాత, ఎస్సై మారుతి, ఎంపీడీవో శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ అనీల్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట : వినాయక నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ సూచించారు. మండలకేంద్రంలోని వైశ్యభవనంలో శుక్రవారం మండలంలోని మండపాల నిర్వాహకులతో మాట్లాడారు. నిమజ్జనం రోజున ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. చెరువుల దగ్గర నిమజ్జనం చేసే సమయంలో ఒకరి తర్వాత ఒకరు నిమజ్జనం చేయాలన్నారు. డిప్యూటీ తహసీల్దార్ సత్యనారాయణ, లైన్‌ఇన్స్‌పెక్టర్ తిరుపతి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రూరల్ సీఐ శ్రీనివాస్

నేడు గూడూరి సీతారాం కథా పురస్కారం ప్రదానోత్సవం





పురస్కార గ్రహీతలు సూర్యధనుంజయ్, పిన్నంశెట్టి కిషన్

సిరిసిల్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): మానేరు తీరంలో ఎంతో మంది కవులు, రచయితలు, కళాకారులను ముందుకు నడిపిస్తున్న సిరిసిల్ల మానేరు రచయితల సంఘం ఆధ్వర్యంలో గూడూరి సీతారం ఫౌండేషన్ సంయుక్తంగా ఏటా జాతీయ స్థాయిలో గూడూరి సీతారం కథ పురస్కారాలను అందిస్తోంది. 2023 సంవత్సరానికి కథా పురస్కారాలను శనివారం సినారె జిల్లా గ్రంథాలయంలో ప్రదానం చేయనున్నారు. ఝోళి గోర్ బంజార సాకి కథా సంపుటి రచయిత్రి ఆచార్య సూర్య ధనుంజయ్, మాలేంబాళవాటిక కథలు రచయిత పిన్నంశెట్టి కిషన్‌కి పురస్కారాలను అందించనున్నారు. సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్, ప్రజాకవి డాక్టర్ దాశరథి అవార్డు గ్రహీత, రచయిత జూకంటి జగన్నాథం, టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్‌గూడూరి ప్రవీణ్, మారసం వ్యవస్థాపకుడు డాక్టర్ పత్తిపాక మోహన్, గూడూరి వేణు ముఖ్య అతిధులుగా హాజరుకానున్నారు. తొలి తరం కథకుడిగా గూడూరి సీతారాం సామాజిక స్పృహ నేపథ్యంలో కథలను అందించారు. జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సినారెకు మిత్రుడిగా ఒకే గ్రామంలో జన్మించిన సీతారాం 87 కథలు రాసినా 65 కథల వరకు మాత్రమే దొరికాయి. కథలను సంకలనంగా మానేరు రచయితల సంఘం తీసుకొచ్చింది. తెలంగాణలో చైతన్యాన్ని నింపిన కథలను రాసిన గూడూరి సీతారాం పేరుతో ఏటా పురస్కారాలను అందిస్తున్నారు.

ఆలయ ఉద్యోగులకు పదోన్నతి



పదోన్నతి ఉత్తర్వులను అందజేస్తున్న ఈవో వినోద్ రెడ్డి

వేములవాడ రూరల్, సెప్టెంబరు 13: వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారి ఆలయంలో రికార్డు అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న నరాల రాజు, రాకేష్, గుడిపల్లి రమణ, మేకల వెంకటేష్, కనకదుర్గ జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి శుక్రవారం పదోన్నతి ఉత్తర్వులను అందజేశారు. ఏఈవోలు శ్రవణ్, శ్రీనివాస్, పర్యవేక్షకులు పూజిత, కూరగాయల శ్రీనివాస్, పురాణం వంశీ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఆలయ గణేశుడి నిమజ్జనం

వేములవాడ రూరల్, సెప్టెంబరు 13: వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బాద్రపద శుద్ధ ఏకాదశి సందర్భంగా శుక్రవారం ఉదయం 9-00 గంటలకు మహాగణపతి మూలమంత్ర హవనము, సాయంత్రం 7-15 గంటలకు లక్ష్మీగణపతిస్వామికి మహాపూజ నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. ఆలయంలో ఏర్పాటు చేసిన గణేశుడికి ఆదివారం హవనానంతరం ఉదయం 11-00గంటలకు పూర్ణాహుతి, రాత్రి 7-15గంటలకు పెద్దసేవ నిర్వహించిన అనంతరం నిమజ్జనం చేయనున్నట్లు పేర్కొన్నారు.

ప్రమాదాల నివారణకు చర్యలు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 13: తరచూ ప్రమాదాలు జరుగుతుండడంతో తంగళ్లపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్‌లో డివైడర్ వద్ద పోలీసులు రేడియం స్టాపర్ ఏర్పాటు చేశారు. క్రాసింగ్‌లో రోడ్డు వెడల్పు చేసి డివైడర్‌తో సెంట్రల్ లైటింగ్ వేశారు. కానీ డివైడర్ ప్రారంభమయ్యే స్థలంలో ప్రమాదల నివారణ సూచిక బోర్డులను మరిచారు. దీంతో పలు రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గ్రహించిన తంగళ్లపల్లి ఎస్సై సుధాకర్ చర్యలు తీసుకోవాలని విలేజ్ పోలీస్ సుధాకర్‌కు సూచించారు. దీంతో శుక్రవారం రేడియం స్టాపర్‌ను ఏర్పాటు చేశారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, సెప్టెంబరు 13: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, గ్రామాలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రుద్రంగి మండలం మానాలలో శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ, అశ్విని హాస్పిటల్, రెనే హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ పారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల ప్రజలకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం అభినందనియమని కొనియాడారు. త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రభుత్వ ఉచిత వైద్యం, విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళ్తోందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు. గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హోదాలో మానల గ్రామానికి వచ్చి గిరిజనులతోనే సామూహిక బోజనం చేశారని, మానాల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తు చేశారు. ఆనాడు పేదల కోసం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని తీసుకువచ్చారని, నేడు దాని పరిమితిని పది లక్షలు పెంచాయమన్నారు. అనంతరం మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మానాల చుట్టు పక్కల ఉన్న అటవీ ప్రాంతం పూర్తిగా ఆక్రమణకు గురవుతోందని, అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. డీఎంహెచ్‌వో వసంతరావు, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐ సిరిసిల్ల ఆశోక్, తూమ్ జలపతి, జక్కు మోహన్, వంశీ, గట్ల మీనయ్య, తర్రె మనోహర్, ఎర్రం గంగ నర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, గండి నారాయణ, మహేష్, పాల్గొన్నారు. .

ఆర్చరీ అకాడమీ ఏర్పాటుకు అనుమతులు



వినతిపత్రం అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : జిల్లాలో ఆర్చరీ అకాడమీ ఏర్పాటుకు శాట్ నుంచి అనుమతులు మంజూరైందని, వాలీబాల్, ఆర్చరీ అకాడమీకి కావల్సిన మౌలిక సదుపాయలు కల్పించడానికి కృషి చేస్తామని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందరెడ్డి అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం మినీ స్టేడియంలోని వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మినీ స్టేడియంలో అరకొర వసతులు ఉన్నాయన్నారు. అనంతరం వాలీబాల్ అకాడమీని పరిశీలించి వాలీబాల్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. జిల్లాను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దడానికి కృషి చేస్తామన్నారు. స్టేడియంలో ఆర్చరీ శిక్షణ పొందుతున్న చిన్నారులతో కలసి మాట్లాడారు. అంతకుముందు అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. మౌలిక సదుపాయాలను కల్పించాలని డీవైఎస్‌వో అజ్మీరా రాందాస్, వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్, ఉపాధ్యక్షుడు చింతకింది శ్యాంకుమార్, కోశాధికారి కోడం శ్రీనివాస్ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ భైరవేణి రాము, కాంగ్రెస్ తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీన్, జిల్లా నాయకుడు భీమవరం శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు చేపట్టండి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి, సెప్టెంబరు 13 : ఒడ్డెర కాలనికి వేళ్లె రోడ్డులో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆన్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని ఇందిరా చౌక్ చౌరస్తా నుంచి ఒడ్డెర కాలనీ వరకు సీసీ రోడ్డు నిర్మాణం కోసం శుక్రవారం కలెక్టర్ సందీప్ కూమార్ ఝాతో కలిసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మట్టి రోడ్డు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే నిదులు మంజూరు చేసి పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజీ సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, కెసిరెడ్డి నర్సరెడ్డి, గండి నారాయణ, కోమిరె శంకర్, చెలుకల తిరుపతి, అభిలాష్, ఇప్ప మహేష్, తర్రె లింగం, ద్యావల రవి, స్వర్గం పరందామ్, గంధం మనోజ్, పోగుల మహేష్, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాలి



మొక్కలను అందిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి

ముస్తాబాద్, సెప్టెంబరు 13: నాటిన ప్రతీ మొక్కను సంరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎక్సైజ్ సూపరింటెండెంట్ పంచాక్షరి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని గీత కార్మిక సంఘం, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఈతచెట్లను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈత వనాన్ని పెంచి ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలని కోరారు. నాటిన ప్రతీ మొక్కను కాపాడుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులను, ఏపీవో, ఈవోను అభినందించారు. ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్, గౌడసంఘం అధ్యక్షుడు తాటిపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్, యాదగిరి, ఎల్లయ్య, బాలయ్య, బాలసాని శ్రీనివాస్‌గౌడ్, అంజనేయులు, గీత కార్మిక సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: విద్యార్థులు నిరాశకు లోనవకుండా ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని మానసిక నిపుణుడు ప్రవీణ్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతోపాటు దుమాల గ్రామాల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఈఎంఆర్ఎస్‌లో ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆలోచన శక్తిని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు స్రవంతి, చిరంజీవి పాల్గొన్నారు.

30న సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

సిరిసిల్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ 38వ వార్షిక మహాసభ ఈ నెల 30న బ్యాంక్ చైర్మన్ రాపెల్లి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు బ్యాంక్ సీఈవో పత్తిపాక శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల పద్మశాలీ కల్యాణ భవన్‌లో నిర్వహించే సమావేశంలో ప్రవేశపెట్టే తీర్మానాలను 27వ తేదీ 5 గంటల్లోగా బ్యాంకులో సమర్పించాలని కోరారు. సర్వసభ్య సమావేశంలో 2023- 24 జమ ఖర్చులు, అప్పులు, లాభ నష్టాల పట్టిక ఆమోదం, 2024-25 అంచనాల బడ్జెట్ ఆమోదం, బ్యాంక్ బైలా సవరణలను ఎజెండాలో చేర్చారు.

మహిళల భద్రతే షీ టీం లక్ష్యం

చందుర్తి సెప్టెంబరు 13: మహిళల భద్రతే షీ టీం లక్ష్యమని ఏఎస్ఐ ప్రమీల అన్నారు. చందుర్తి మండలం నర్సింగాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆధ్వర్యంలో విద్యార్థులకు భద్రత, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. మహిళల రక్షణ కోసం జిల్లాలో షీ టీమ్‌లు ఏర్పాటు చేశారన్నారు. మహిళలు, విద్యార్థినులు ఈవ్‌టిజింగ్‌కు గురైతే షీటీం వెంటనే స్పందిస్తుందని, ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం

- స్కూల్ పిల్లలకు గాయాలు

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్ శివారులోని బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద పెద్దపల్లి వైపు నుంచి కరీంనగర్‌కు వస్తున్న బస్సు, లారీలు ఒకదానికి ఒకటి ఢీకొట్టగా ఆ వెనుకనే వస్తున్న ఆటో ప్రమాదానికి గురైంది. శుక్రవారం ఉదయం రాజీవ్‌రహదారి ఫ్లైఓవర్ వద్ద మొదట లారీని డ్రైవర్ హఠాత్తుగా ఎడమవైపు తిప్పగా ఆ వెనుక ఉన్న బస్సు కూడా ఎడమ వైపు మలుపు తీసుకుంటుండగా వెనుకవస్తున్న ఆటోకు బలంగా తగిలింది. దీంతో ఆటోలో ఉన్న ప్రైవేట్ స్కూల్ ఆరుగురు విద్యార్థుల్లో ముగ్గురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆర్టీసీ బస్సులోని ప్రయాణికులు కొందరికి కూడా స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. రోడ్డుపై మూడు వాహనాలు ఢీకొట్టి నిలిచిపోవటంతో కిలోమీటర్ దూరం వరకు వాహనాలు అరగంట వరకు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి రాకపోకలను క్రమబద్ధీకరించారు.



రోడ్డుపై నిలిచిపోయిన వాహనాలు(ఇన్‌సెట్‌లో ధ్వంసమైన ఆటో)

రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక

రామడుగు, సెప్టెంబరు 13: మండలంలోని ఇద్దరు విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. గోపాల్‌రావుపేట గ్రామంలోని ప్రగతి హైస్కూల్‌కు చెందిన పదో తరగతి విద్యార్థి దండవేణి రామ్‌తేజ్, వెలిశాల గ్రామంలోని సరస్వతి హైస్కూల్‌కి చెందిన 8వ తరగతి విద్యార్థి ముచ్చే చరణ్ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 14న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను ఆయా పాఠశాలల కరస్పాండెంట్లు అన్నదానం రాధాకృష్ణ, ఉప్పు శ్రీనివాస్, ప్రిన్సిపాల్ మునిందర్‌రెడ్డి అభినందించారు.

రాష్ట్రస్థాయి జూనియర్ బేస్ బాల్ పోటీలకు..

మానకొండూర్, సెప్టెంబరు 13: రాష్ట్రస్థాయి జూనియర్ బేస్‌బాల్ పోటీలకు మండలంలోని వెల్ది ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపిక అయ్యారు. నిర్మల్ జిల్లాలో ఈ నెల 14 నుంచి 16వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో బాలికల విభాగంలో తనుజ, లాస్య, హాసిని, సహస్ర, తనసి, సమీర, బాలుర విభాగంలో రాంచరణ్, సాయిచరణ్, రుత్విక్, ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్ శ్రీనివాస్, పీఈటీ ఎండీ యూనిష్‌పాషాతెలిపారు. వీరి ఎంపికపై ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

ఎన్‌టీపీసీలో ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తా

- త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

జ్యోతినగర్, సెప్టెంబరు 13: రామగుండం తహసీల్దార్ కార్యాలయం సమీప రాజీవ్ రహదారిపై శుక్రవారం ఎల్‌పీజీ ట్యాంకర్ బోల్తాపడింది. హైదరాబాద్ నుంచి నాగ్‌పూర్‌కు ఎల్‌పీజీ గ్యాస్‌ను తరలిస్తున్న ట్యాంకర్ అదుపు తప్పి బోల్తాకొట్టింది. అయితే ట్యాంకర్‌లోని గ్యాస్ లీక్ కాకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని అత్యంత జాగ్రత్తగా జేసీబీతో ట్యాంకర్‌ను పైకి లేపారు. ఎలాంటి అగ్ని ప్రమాదం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు కృషి చేయడంతో ప్రమాదం తప్పింది.

పోగొట్టుకున్న పర్సు అప్పగింత

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కరీంనగర్‌లోని మార్కెట్ ఏరియాలో శుక్రవారం ఉదయం దోనపాటి అనుష అనే మహిళ తన పర్సు పోగొట్టుకోగా ఆ పర్సు తోటపల్లికి చెందిన సంతోష్ అనే వ్యక్తికి దొరికింది. సంతోష్ నిజాయితీగా ఆ పర్సును కరీంనగర్ ఒకటో టాణా పోలీసులకు అప్పగిం చాడు. పోలీసులు పర్సులో ఉన్న ఆధార్ కార్డుతో అనుషకు సమాచారం అందించారు. అనూష భర్త రమణారెడ్డిని టాణాకు పిలిచి పర్సును అప్ప గించారు. పర్సులో 1,500 రూపాయలతో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

కొండగట్టులో తలనీలాల టెండర్లు మళ్లీ వాయిదా



కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, టెండర్‌దారులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం పరి ధిలో తలనీలా పోగు చేసుకునేందుకు గాను అధికారులు హైదరాబాద్‌లోని దేవాదాయ కమిషనర్ కార్యలయంలో ఈ-టెండర్, సీల్డ్ టెండర్ కం బహిరంగ వేలం నిర్వహించగా మళ్లీ వాయిదా పడింది. ఇప్పటికే రెండు సార్లు టెండర్లు నిర్వహించగా తగిన వేలం రాకపోవడంతో వేలం వాయిదా వేసిన అధికారులు మూ డో సారి శుక్రవారం నిర్వహించారు. ఇందులో పది మంది టెండర్ దారు లు పాల్గొన్నారు. అయినప్పటికీ సరైన పాట రానందున వేలం వాయిదా వేస్తున్నట్లు ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏడాది కాలపరిమితికి గాను మొదటి సారి నిర్వహించిన వేలంలో రూ.కోటి 62లక్షల 1116 హెచ్చు పాట రాగ ఈ సారి అక్కడి నుంచే వేలం ప్రారంభించారు. అయినప్పటికీ రూ1.68కోట్లు మాత్రమే పలికింది. దీంతో వాయిదా వేసిన అధికారులు మళ్లీ ఈ నెల 30న టెండర్లు నిర్వహిస్తామని ప్రక టించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అంజయ్య, పర్యవే క్షకులు చంద్ర శేఖర్ ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. టెండర్‌దారులు కుమ్మక్కు అవడంతోనే వేలం పెరగడం లేదని తెలుస్తోంది.

ఎన్నో వెతలు.. కథలుగా అక్షర రూపం

» కరీంనగర్ కథల సంకలనం

» నేడు రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరణ



కరీంనగర్ కథల సంపుటి

(ఆంధ్రజ్యోతి, సిరిసిల్ల)

కథా రచనలు ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొస్తాయి. లేదా కాసేపు యాతన మరిచి ఆహ్లాదప రిచే విధంగా మనస్సును తేలిక పరుస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని నక్సల్ బరి, శ్రీకాకుళం, గోదావరి ప్రతిఘటన, రైతాంగా పోరాటాల నుంచి పుట్టిన కథలు ఇప్పటికీ చదివి స్తున్నాయి. ప్రశ్నించే తత్వాన్ని ఇస్తున్నాయి. కొంత కాలంగా కథా రచనల్లో స్తబ్ధత నెలకొందని చెప్పవచ్చు. ఈ పరిస్థితుల్లో 63 కథలతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన తొలితరం, మలితరం రచయితల నుంచి మొదలుకొని ఈ తరం యువ రచయితల వరకు అందించిన కథలను పోగు చేసి 'కరీంనగర్ కథలు' పేరుతో సంకలనాన్ని తీసుకొ చ్చారు. తెలంగాణ పరిస్థితులను అద్దంపట్టే విధంగా రాసిన కథలే కేంద్ర బిందువుగా కనిపిస్తాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కథకులతో వెల్లడవుతున్న కథల సంపుటిని శనివారం సిరిసిల్లలోని రంగినేని ట్రస్ట్‌లో ఆవిష్కరించనున్నారు. రంగినేని ఎల్లమ్మ పురస్కార కమిటీ చైర్మన్ రంగినేని మోహన్‌రావు అధ్యక్షతన జరిగే అవిష్కరణోత్సవంలో కేంద్ర సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి కన్వీనర్ అచార్య సి.మృణాళిని విశిష్ట అతిధిగా అచార్య సి. కాశీం హాజరుకానున్నారు.

- మరోసారి సాహిత్య అభిమానుల ముందుకు..

కరీంనగర్ కథలు ప్రముఖ రచయితలు జూకంటి జగన్నాథం, డాక్టర్ నలిమెల భాస్కర్, పెద్దింటి అశోక్ కుమార్, డాక్టర్ పత్తిపాక మోహన్, మద్దికుంట లక్ష్మణ్, గరిపెల్లి అశోక్ సంపాదకవర్గంలో మరోసారి సాహిత్య అభిమానుల ముందు కొచ్చాయి. కథ సంకలనాన్ని, సాహిత్యా న్ని ప్రోత్సహించి ముందుకు నడి పించే రంగినేని సుజాత మోహన్‌రావు ఎ డ్యుకేషనల్, చారిటెబుల్ ట్రస్ట్ చైర్మన్ రంగినేని మోహన్‌రావు ఆర్థిక సహకారం అందించా రు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మానేరు, మూలవాగు, గోదావరి తీరాల నుంచి ఎంతో మంది కవులు, కథకు లు వచ్చారు. వారి కథ లను ఎంపిక చేసి సంకలనంగా తేవడం సవాలుగానే చెప్పుకోవచ్చు. కాగా కరీంనగర్ కథల పేరుతో వచ్చిన సంపుటిలో కథలు దొరల గడీల నుంచి గ్రామాల్లో సాగిన సంఘర్షణలు, పోరాల జ్ఞాపకాలను మరోసారి పలకరిస్తున్నాయి. తొలి కథకుల్లో ఒకరైన అవునూర్ వేణుగోపాల్‌రావు, జి.రాములు, ప్రధాని పీవీ నరసింహారావు నుంచి అల్లం రాజయ్య, సాహూ, చెన్నమ నేని రాజేశ్వర్‌రావు, చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు, నలిమెల భాస్కర్, జూకంటి జగన్నా థం, సాధన, బీఎస్ రాములు, జింబో, తుమ్మేటి రఘో త్తమరెడ్డి, పెద్దింటి అశోక్‌కుమార్, డాక్టర్ విజయమో హన్‌రెడ్డి, సురమౌళి, మచ్చ ప్రభాకర్, చైతన్య ప్రకాష్, అల్లం వీరయ్య, కేవి నరేందర్, కాలువ మల్లయ్య, జయధర్ తిరుమలరావు, వెల్దండి శ్రీధర్, నూతన్, నల్ల అదిరెడ్డి, మిత్ర, చెన్న మనేని హనుమంతరావు, ఆడెపు లక్ష్మణ్, ఇలా అనేక మంది కథల ను పొందుపరిచారు.

ఏజెన్సీకి కొండగట్టు మాస్టర్‌ప్లాన్ తయారీ

- తీర్మానం చేసిన కమిటీ - హైదరాబాద్‌లో సభ్యుల సమావేశం



సమావేశంలో పాల్గొన్న అధికారులు తదితరులు

మల్యాల, సెప్టెంబరు 13: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం మాస్టర్‌ప్లాన్ ఏజెన్సీ ద్వారా రూపొందించడానికి నిర్ణయించారు. ఇందుకు గాను అవసరమైన ఏజెన్సీ నియామకానికి మాస్టర్‌ప్లాన్ కమిటీ సభ్యులు తీర్మానం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లో కమిటీ సభ్యులు దేవాదాయ కమిషనర్ కార్యాలయంలో శుక్రవారం సమావేశం అయ్యారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో మాస్టర్‌ప్లాన్ తయారీని ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయిం చగా అందుకు గాను ఈ-ప్రొక్యుర్‌మెంట్ ద్వారా చర్యలు తీసుకుంటామని ఈవో రామకృష్ణరావు తెలిపారు. ఏజెన్సీలు రూపొందించిన మాస్టర్‌ప్లాన్ పరిశీలించి అందుకు తగిన చర్యలు చేపట్టడానికి ఏకగ్రీవంగా తీర్మానం చేశామని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు ఎండోమెంట్ సీఈ, అడిషనల్ కమిషనర్, ఎస్ఈ, స్తపతి, ఈఈ, వేములవాడ దేవ స్థానం ఈఈ, కొండగట్టు ఈవో రామకృష్ణరావు, ప్రధానర్చకులు జతేంద్రప్రసాద్‌లతో పాటు ఆలయ అధికారులు అంజయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలి

సుభాష్‌నగర్, సెప్టెంబరు 13: ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశం కల్పించాలని బహుజన సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు మారంపెల్లి లక్ష్మీనారాయణ కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నగరం లోని ప్రెస్‌భవన్‌లో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీలకు రాజకీ యంగా అవకాశం కల్పిస్తే ప్రజలకు సేవలందిస్తారని అ న్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి మీసా ల ధన్‌రాజ్, జిల్లా కార్యదర్శి లింగంపల్లి లక్ష్మణ్, హస్తపురం రాజయ్య, అక్కపెల్లి మల్లేశం, చింతల రమేశ్, చింతల చిరంజీవి, హస్తపురం రమేశ్, గాలి అనిల్, నాగి అశోక్‌కుమార్, గుర్రాల రవీందర్, బెజ్జంకి చంద్రకాంత్ తది తరులు పాల్గొన్నారు.

శ్రీరాంసాగర్‌కు కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

జగిత్యాల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి శుక్రవారం ఇన్ ఫ్లో కొనసాగింది. ఎస్సారెస్పీ లోకి 28,465 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టులో ప్రస్తుతం 80.501 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మిషన్ భగీరథ, సాగు నీటి కాలువలు, ఇతర అవసరాలకు 28,465 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

మధ్యాహ్న భోజనంలో నీళ్ల చారు

- కడుపు నిండా తినని విద్యార్థులు

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండలం అక్కపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యా ర్థులు అర్ధకాలితో అలమటించారు. మధ్యాహ్న భోజన నిర్వాహకులు నీళ్ల చారు వడ్డించడంతో పిల్లలు కడుపు నిండా తినలేకపోయాడరు. ఆకలితో మధ్యాహ్నం 2.30 గంటలకు ఆకలి అవుతోందని, ఇంటికి పంపించా లంటూ సుమారు 30 మంది పిల్లలు తరగతి గదుల్లో ఏడ వడం ప్రారంభించారు. గమనించిన హెచ్‌ఎం లింబయ్య ఏడుస్తున్న విద్యార్థులను ఇంటికి పంపించారు. ఇళ్లకు చేరు కున్న పిల్లలు భోజనం చేసి తిరిగి పాఠశాలకు వచ్చారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు మధ్యాహ్న భోజనం ని ర్వాహకులు, ఉపాధ్యాయుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశా రు. ఈ విషయంపై హెచ్‌ఎం లింబయ్యను వివరణ కోరగా మధ్యాహ్న భోజన నిర్వాహకులు విద్యార్థులకు సరి పడ పప్పు వండకపోడంతో సమస్య తలెత్తిందని పేర్కొ న్నారు. పిల్లలు ఆకలితో ఏడిస్తే వారి ఇళ్లకు పంపించామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందేలా చూస్తామని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

కరీంనగర్ క్రైం, సెప్టెంబరు 13: కొత్తపల్లి మండలం రేకుర్తిలోని శివారులోని ప్రభుత్వ వైద్య కళాశాల సమీ పంలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమా దంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడని పోలీసులు తెలిపా రు. మృతదేహాన్ని కరీంనగర్ ప్రభుత్వ ఆసుప త్రిలోని మార్చ్యూరీ గదిలో భద్రపరి చామని పోలీసులు తెలిపారు. మృతుడిని గుర్తించినవారు. 9494490268నంబరకు సమా చారం అందించాలని పోలీసులు కోరారు.

జాతీయ విపత్తు కింద 10వేల కోట్లు కేటాయించాలి

» గత ప్రభుత్వం తీరు వల్లే నేడు వీధుల్లోకి రాజకీయాలు » సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

పెద్దపల్లి రూరల్, సెప్టెంబరు 13: కోన్ని రోజుల క్రితం రాష్ట్రంలో వచ్చిన వరదల వల్ల వేల ఎకరాల పంట నష్టం వాటిల్లిం దని, దానికి జాతీయ విపత్తు కింద 10 వేల కోట్లు కేటాయించాలని కేంద్ర ప్రభు త్వాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు డి మాండ్ చేశారు. శుక్రవారం మండలం లోని పెద్దబొంకూరులో సీపీఐ పార్టీ కార్యవర్గ సభ్యులు కలవేన శంకర్ తండ్రి సమ్మయ్య ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశి వరావు పరామర్శించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అధినేత అధికారంలో ఉన్నప్పుడు ఇతర పార్టీల ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకొని రాజకీ యాలను దిగజార్చరని దీని వల్ల రాజకీయాలన్ని అసెం బ్లీలో ఉండలా.. వీధుల్లోకి వచ్చాయన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు అసెంబ్లీలో సమస్య లను ప్రస్తావించాల్సింది పోయి ఏకంగా రోడ్లపైనే దమ్ముం దా.. చూసుకుందామా అంటూ అసభ్యపదజాలంతో దుర్భ షలాడుకుంటున్నారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశికరె డ్డి, కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీల సవా ళ్లను చూస్తే రాజకీయం అంటే ఎంత దిగజారిందో అర్థమవుతుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కౌశికరెడ్డి కూడా ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరా రని, దానిని మర్చిపోవద్దన్నారు. వేరే పార్టీతో ఎమ్మెల్యేగా గెలిచి ఇతర పార్టీలో చేరే ముందు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, లేకుంటే అలా చేరిన వారికోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు.

వీధుల్లో సవాల్‌లు వేసుకునేకంటే కోర్టుల ద్వారా పరిష్క రించుకోవాలన్నారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల పట్ల సీపీఐ పార్టీ పూర్తిగా ఖండిస్తుందన్నారు. నక్సలైట్ల పట్ల బిజేపి మంత్రులు అసభ్య కరంగా మాట్లాడుతున్నారని వారు కూడా భారతదేశంలో ఉన్నారని వారికి కూడా దేశభక్తి ఉందన్నారు. అలాంటి వారిని చంపేస్తామని హెచ్చరించ డం సబబు కాదన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దేశంలో నక్సలిజాన్ని తూడ్చి ఎడుతానని వ్యాఖ్యానించడం, ఆ స్థాయిలో ఉండి అలాగే సంభోదించడం సరైంది కాద న్నారు. దేశ హోం శాఖ మంత్రి అమిత్‌షా మార్చి 2026 వరకు దేశంలో మావోయిస్టులు అనే మాట లేకుండా చంపేస్తామని చెప్పడం హేయమైనా చర్య అని మావోయి స్టులకు కూడా దేశం పట్ల గౌరవం, భక్తి ఉందని అన్నారు. ఈ మధ్యన నడుస్తున్న హైడ్రా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయడానికి మొట్టమొదటి సారిగా ఈ ప్రభుత్వానికి కమ్యూనిస్టు పార్టీ మద్దతు పలికిందన్నారు. నాలా, చెరు వులు, కుంటల్లో కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జాలు చేసి అపార్ట్‌మెం ట్‌లు, పెద్ద పెద్ద విల్లాస్‌లు నిర్మించారని, దీంతో హైదరా బాద్‌లో వర్షాలు కురిసినప్పు డల్లా ఇళ్లు, నాలాలు నిండి జలదిగ్బంధమవుతుందన్నారు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని గుర్తు చేశారు. హైడ్రా అందరికి వర్తిం చాలని , పేద ప్రజల ఆ స్థలాల్లో ఇళ్లు కట్టుకుంటే వారికి ప్రత్నామ్నాయంగా చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, మర్రి వెంకటస్వామి, పెద్దపల్లి సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, గౌతం గోవర్ధన్, బాలసాని లెనిన్, కోయ్యాడ సృజన్‌కుమార్, మునీర్, సమ్మయ్య, అరెపల్లి మానస్‌కు మార్, చంద్రగిరి ఉదయ్‌కుమార్, కల్లెపల్లి నవీన్‌లతో పా టు పలువురు ఉన్నారు.

డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు



డాక్టర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు చూపుతున్న పోలీసులు

పెద్దపల్లి టౌన్, సెప్టెంబరు 13: డాక్టర్, నర్సు నిర్లక్ష్యంగా వైద్యం అందించిన కారణంగానే తన కూతురు చనిపోయిందనే కోపంతో డాక్టర్ కొక్కుల రాజేష్‌పై కత్తితో దాడిచేసి గాయపరిచిన వ్యక్తిని పోలీసులు శుక్రవారం రాత్రి అరెస్టు చేశారు. పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మన్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లి పట్టణం చింతలవాడకు చెందిన ఎండీ ఖదీర్ హుస్సేన్ పండ్ల వ్యాపారం చేసుకుని జీవిస్తున్నాడు. అతడి చిన్న కూతురు 7 నెలల అబిహా నంజు అనారోగ్యానికి గురి కావడంతో ఈనెల 8వ తేదీన పట్టణంలో గల సిద్ధార్థ హాస్పిటల్ చేర్పించాడు. 10వ తేదీన డాక్టర్ డిశ్చార్జి చేయడంతో ఇంటికి వెళ్లారు. 12వ తేదీన ఉదయం పాపకు ఇంజక్షన్ ఇప్పించేందుకు రాగా, డాక్టర్, నర్సు ఇద్దరు కలిసి ఇంజెక్షన్ ఇచ్చారు. ఆ వెంటనే అబిహా నంజు ఆరోగ్యం విషమించడంతో మెరుగైన వైద్యం కోసం డాక్టర్ సూచన మేరకు కరీంనగర్‌లోని స్పర్శ ఆసుపత్రికి తరలించారు. మధ్యాహ్నం 3:30 గంటలకు పాప మరణించింది. డాక్టర్, నర్సు నిర్లక్ష్యం కారణంగానే ఖదీర్ డాక్టర్‌పై కత్తితో దాడి చేసి గాయపరిచాడని తెలిపారు. ఖదీర్‌పై సెక్షన్ 109(1), 329(1), 324(5) రెడ్ విత్ 3(5) బీఎన్ఎస్ అండ్ సెక్షన్ 8(2) కింద అతడిపై కేసు నమోదు చేసి అరెస్టు చేశామని ఎస్ఐ తెలిపారు.

దొంగతనం కేసులో ఒకరి రిమాండ్



వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస్‌గౌడ్

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: రెండు రోజుల కిందట ఇంటి యజమాని తన కుటుంబ సభ్యులతో కలిసి వేరే గ్రామానికి వెళ్లడంతో పని మనిషి దొంగ బుద్ధి చూపాడు. సుమారు రూ.5 లక్షల విలువైన బంగారు ఆభర ణాన్ని ఎత్తుకెళ్లాడు. దొంగను పోలీసులు 24 గంటల్లో పట్టుకొని రిమాండ్ తరలించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ కార్యాలయంలో రూరల్ సీఐ శ్రీనివా స్‌గౌడ్ శుక్రవారం వివరాలు వెల్లడించారు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ పరిధి లోని గంభీరావుపేట మండలం నర్మాలలోని పురం గోవర్ధన్‌రావు ఇంటిలో ఈ నెల 12న చోరీ జరిగింది. ఎస్ఐ రామ్మోహన్ ఆధ్వర్యంలోని పోలీ సులు రంగంలోకి దిగి ఇంటిలోని బీరువా, చుట్టు పక్కల పరిశీలించారు. పని మనిషిపై అనుమానం రావడంతో అదే గ్రామానికి చెందిన కర్రోళ్ల నర్సింలును అదుపులోకి తీసుకుని విచారించారు. బంగారు ఆభరణాన్ని దొంగిలించానని అంగీకరించాడు. నిందితుడి వద్ద నుంచి 66 గ్రాముల బంగారు ఆభరణాన్ని స్వాధీనం చేసుకున్నారు. పని మనిషి కర్రోళ్ల నర్సిం లును అరెస్ట్ చేశారు. దొంగతనం కేసును 24 గంటల్లో ఛేదించిన ఎస్ఐ రామ్మోహన్, సిబ్బందిని సీఐ శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు.

70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

మల్యాల, సెప్టెంబరు 13: అక్రమంగా నిల్వ ఉంచిన 70 క్వింటాళ్ల రేషన్‌బియ్యంను అధికారులు పట్టుకున్నారు. దిగువ కొండగట్టులో పెద్దమ్మవాళ్ల కాలనీలో బియ్యం పట్టుకొని సివిల్‌సప్లై గోదాంకు తరలించారు. దాడిలో సివిల్‌సప్లై డీటీ శ్రీనివాస్, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ స్వామి, ఎస్సై నరేశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జ్వరంతో మాజీ సర్పంచ్ మృతి



మమత(ఫైల్)

జగిత్యాలరూరల్, సెప్టెంబరు 13: జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ తాజామాజీ సర్పంచ్ అంకం మమత(35) శుక్రవారం జ్వరంతో మృతి చెందారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మమత మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుతోంది. కుటుంబ సభ్యులు ఆమెను జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యుల సూచన మేరకు ఆమెను కరీంగనర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిం చారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శుక్ర వారం మృతి చెందింది. 2019-2024 వరకు జాబితా పూర్ సర్పంచ్‌గా గ్రామానికి సేవలు అందిం చారు. అతి పిన్న వయస్సులో జ్వరంతో జాబి తాపూర్ మాజీ సర్పంచ్ మమత మృతిచెందడం చాలా బాధకరమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మమత కుటుంబసభ్యులను ఎమ్మెల్యేతో పాటు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత వేర్వేరుగా పరామర్శించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం



రాజు(ఫైల్)

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: ఎల్లారెడ్డిపేట మండ లం కోరుట్లపేట శివారులో శుక్రవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో గంభీరావు పేట మండలం నర్మాలకు చెందిన దానబోయిన రా జు (45) అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. ఎల్లారె డ్డిపేట మండలం కోరుట్లపేటకు చెందిన హనుమ పెద్ద పోచయ్య తీవ్రంగా గాయపడ్డాడు. రాజు తన ద్విచక్రవాహనంపై స్వగ్రామం నుంచి కోరుట్లపేట మీదుగా గొల్లపల్లి వైపునకు వస్తున్నాడు. కోరుట్ల పేట వాసి పెద్దపోచయ్య తన బైక్‌పై పొలం వద్దకు వెళ్లి వస్తున్నాడు. రెండు వాహనాలు ఎదురెదురుగా అతి వేగంగా ఢీకొన్నాయి. రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపిన పోచయ్యను 108 వాహనంలో మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించా రు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలు

సైదాపూర్, సెప్టెంబరు 13: సైదాపూర్ మండలంలోని సోమారం చౌరస్తా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో సమ్మయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సమ్మయ్య ఉద్యోగరీత్యా బైక్‌పై మరో ఉపాధ్యా యుడితో కలిసి మొలంగూర్ నుంచి ఆకునూర్ పాఠశాలకు వస్తున్నాడు. ఆర్టీసీ బస్సు సైదాపూర్ నుంచి సోమారం మోడల్ స్కూల్‌కు వెళ్తుంది. ఈ క్రమంలో సోమారం క్రాసింగ్ వద్ద బస్సు, బైక్ ఒకదానికొకటి ఢీకొన్నాయి. సమ్మయ్యకు తీవ్రగాయాలు కాగా హుజూరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమ్మయ్య ఆకునూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పనిచేస్తున్నాడు.

ఒకరి రిమాండ్

ఇల్లంతకుంట, సెప్టెంబరు 13: మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన బండారి శంకరయ్య ఇంట్లో నుంచి విలువైన పత్రాలు ఎత్తుకెళ్లిన బండారి పర్శరాములును రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. చంద్రయ్య ఇంటికి తాళం వేసి కరీంనగర్ వెళ్లాడు. శుక్రవారం ఇంటికి వచ్చి చూడగా తాళం పగటగొట్టి ఉంది. బంగారు, వెండి వస్తువులతోపాటు భూమిపత్రాలు, ఇతర డాక్యు మెంట్స్ చోరీకి గురయ్యాయి. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు, విచారణ చేపట్టగా పొత్తూరు వంతెన సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న అదే గ్రామానికి చెందిన పర్శరాములును అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించాడు. కొంతకాలంగా ఇద్దరి మధ్య భూవివాదం కొనసాగుతున్నట్లు ఎస్సై తెలిపారు.

క్రైం వార్తలు

గిరిజన పాఠశాల పీఈటీపై కేసు

తంగళ్లపల్లి, సెప్టెంబరు 13: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ శివారులోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల పీఈ టీ జ్యోత్స్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. పాఠశాలలోని విద్యార్థులను పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు, శారీరకంగా హింసించినందుకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. పీఈటీని విధు ల్లో నుంచి తొలగించారని తెలిపారు.

ఉపాధ్యాయులపై కేసు నమోదు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపెల్లిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు. పాఠశాలలో చదువుకుంటున్న బాలికలపై ఇద్దరు ఉపాధ్యాయులు సదానందం, అబ్దుల్ ఖాద్రి అసభ్యంగా ప్రవర్తించారంటూ వారి కుటుంబ సభ్యులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

హత్యాయత్నం కేసులో జరిమానా

వేములవాడ, సెప్టెంబరు 13: చర్చి ఫాదర్‌పై హత్యాయత్నం కేసులో 18 మందికి న్యాయస్థానం జరిమానా విధించినట్లు వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015లో వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్ సమీపంలో చర్చి ఫాదర్ తిమోతిని తొల గించి బ్రదర్ సువర్ణపాల్‌ను ఫాదర్‌గా నియమించిన సందర్భంలో ఫాదర్ తిమోతి మరో 17 మందితో చర్చిలోకి ప్రవేశించి ఫాదర్ సువర్ణపాల్ పై హత్యాయత్నం చేసినట్లు కేసు నమోదైంది. ఈ కేసుపై విచారణ జరిపిన న్యాయమూర్తి రాధికా జైస్వాల్ ఒక్కొక్కరికి పదివేల రూపాయల జరిమానా విధించినట్లు సీఐ వివరించారు.

విద్యుత్ మోటార్ల వైర్ల దొంగతనం

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని పెద్దరాతుపల్లి గ్రామ శివారులోని మానేరు పరివాహక ప్రాంత రైతుల విద్యుత్ మోటార్లకు సంబంధించిన కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి ఎత్తుకెళ్లినట్లు ఆ గ్రామ రైతులు తెలిపారు. శుక్రవారం వ్యవసాయ విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి చూడగా సుమారు 20 మంది రైతుల స్టార్టర్ నుండి విద్యుత్ మోటార్ వచ్చే కాపర్ వైర్‌ను దొంగిలించినట్లు పేర్కొన్నారు. సుమారు రూ.70వేల వరకు నష్టం జరిగినట్లు రైతులు సలీం లక్కాకుల రమే ష్, బొజ్జం రాజయ్య, లక్కాకుల సదయ్య, తోట రవి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ఉపాధ్యాయులపై ఇన్‌చార్జి డీఈవో విచారణ



విచారణ జరుపుతున్న ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు

కాల్వశ్రీరాంపూర్, సెప్టెంబరు 13: మండలంలోని తారుపల్లి గ్రామంలో ఇద్దరు ఉపాధ్యాయులు ఆ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికలను వేధించడంపై ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు శుక్రవారం విచా రణ చేపట్టారు. తారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న బాలికల పట్ల ఇద్దరు ఉపాధ్యాయులు అసభ్యంగా ప్రవర్తించిన విషయం విధితమే. అసభ్య ప్రవర్తన పట్ల బాలికల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు దేహశుద్ధి చేశారు. ఈ సంఘటనపై స్పందించిన ఇన్‌చార్జి డీఈవో తారుపల్లి ఉన్నత పాఠశాలల పాఠశాలలోని ఉపాధ్యాయులను, విద్యార్థులను వేరువేరుగా అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులపై విచారణ అనంతరం నివేదిక తయారు చేసి సంబంధితపై అధికారులకు ఈ నివేదికను అంద జేయనున్నట్లు ఇన్‌చార్జి డీఈవో జనార్దన్‌రావు తెలిపారు.

సీతారాం ఏచూరికి ఘన నివాళి



సిరిసిల్లలో నివాళులర్పిస్తున్న ఐద్వా నాయకురాళ్లు

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 13 : భారతదేశం గొప్ప మహనీయుడిని కోల్పోయిందని సీతారాం ఏచూరి మరణం సీపీఎంకు తీరని లోటని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) జిల్లా కార్యదర్శి విమల అన్నారు. సిరిసిల్ల పట్టణం బీవైనగర్‌లోని అమృత్‌లాల్ శుక్లా కార్మిక భవనంలో శుక్రవారం ఐద్వా జిల్లా కమిటీ అధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా విమల మాట్లాడుతూ ఏచూరి తన విద్యార్థి దశ నుంచి ఎస్ఎఫ్ఐలో పని చేశారని, జాతీయ అధ్యక్షుడిగా జేఎన్‌ఈ అధ్యక్షుడిగా మూడుసార్లు సీపీఎం జాతీయ కార్య దర్శిగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నో సేవలు దేశానికి అం దించారని అన్నారు. అయన ఆశయాలను నేటి తరం కొన సాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్య క్షురాలు సూరం పద్మ, కొండ సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని బస్టాండు ప్రాంతంలో శుక్రవారం సీతారాం ఏచూరి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనీల్‌కుమార్, సీఐటీయు మండల అధ్యక్షుడు వరుకోలు మల్లయ్య, కార్యదర్శి సావనపెల్లి రాములు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ: సీపీఎం దివంగత నేత సీతారాం ఏచూరికి ఆ పార్టీ వేములవాడ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎగుమంటి ఎల్లారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తెలంగాణ చౌక్‌లో సీతారాం ఏచూరి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు యోధుడిగా పేరుగాంచిన సీతారాం ఏచూరి మరణం పార్టీకి తీరని లోటన్నారు. బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి ఎస్ఎఫ్ఐ విద్యార్థిగా వామపక్ష భావజాలానికి ఆకర్షితుడయ్యారని, పీడిత వర్గాల అభ్యున్నతి కోసం, దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం జీవితాంతం ఎర్రజెండా బాటలో పోరాడిన మహనీయుడు అని కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల, కార్మిక వర్గాల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు అని, జీవితాంతం ఎలాంటి మచ్చ లేకుండా నీతి నిజాయితీకి మారుపేరుగా, గొప్ప మేధావిగా, బహుభాషా కోవిదుడిగా ప్రశంసలందుకున్నారన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలను సాధించడం కోసం రాబోయే కాలంలో ఆయన స్ఫూర్తిని అందిపుచ్చుకొని పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ డివిజన్ నాయకులు ముక్తికాంత అశోక్, మల్లారపు ప్రశాంత్, గురజాల శ్రీధర్, రామంచ అశోక్, పరుశురాం, జవ్వాజి విమల, మల్యాల నర్సయ్య, సిఐటియు జిల్లా నాయకులు గుర్రం అశోక్ తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో నివాళులర్పిస్తున్న నాయకులు

కుంకుమ పూజలు.. అన్నదానాలు



ఆది శ్రీనివాస్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకులు

సిరిసిల్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం సిరిసిల్లలోని సుభాష్‌నగర్‌లో వినాయక యువమిత్ర మండలి ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సామల సుప్రియ, ఎర్రగుంట లలిత, ఆడెపు దివ్య లగిశెట్టి అన్నపూర్ణ, ఎనగందుల ఉమ, గంగుల రూప, ఎర్రగుంట సరిత, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: గణేశ్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించు కుని ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని యువజన, కుల సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినా యక మండపాల వద్ద శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. మంగళహారతులు సమర్పించి ఆది దేవుడికి మొక్కులు చెల్లించుకున్నారు. ఎంపీడీవో సత్తయ్య, ప్యాక్స్ చైర్మన్ కృష్ణా రెడ్డి, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగ య్య, కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు నర్సయ్య, లక్ష్మా రెడ్డి, కిషన్, బాల్‌రెడ్డి, సుభాష్, నర్సింహారెడ్డి, రాజారాం, నర్సిం లు, లక్ష్మారెడ్డి, సంజీవరెడ్డి ఏకదంతుడిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదానం చేశారు.

కొనసాగుతున్న వినాయక నవరాత్రోత్సవాలు

ఇల్లంతకుంట: మండలంలోని పలు గ్రామాలలోని వినాయ క మండపాలలో శుక్రవారం కుంకుమ పూజలు నిర్వహిం చారు. మండలకేంద్రంలోని గంగాధర ఆలయంలో మహిళలు పెద్దసంఖ్యలో మొక్కులు తీర్చుకున్నారు. మండపాల వద్ద యువజన సంఘాల నాయకులు అన్నదానం చేపట్టారు.

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల కేంద్రంలోని వినాయక మండపాల్లో భక్తులు అన్నదానం కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. కార్యక్రమాల్లో భక్తులు వినోద, మట్ట రాణి, ఏదునూరి పద్మ, నాగేశ్వర్‌రావు, లక్ష్మీ, వనజ, మమత తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: తంగళ్లపల్లి మండలం మండేపల్లి చైతన్య యూత్ అసోసియేషన్ గణేశ్ మండపం వద్ద ఎస్సై సుధాకర్‌తో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు గనప శివజ్యోతి, బుస్స స్వప్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఎస్సై సుధాకర్, మాజీ ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.

వేములవాడ రూరల్: వేములవాడ అర్బన్ మండలంలోని



అన్నదానం ప్రారంభిస్తున్న ఎస్సై సుధాకర్



సిరిసిల్లలో మహిళల కుంకుమ పూజలు

అనుపురంలో ఎస్‌సీవై యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న యూత్, 11 టైగర్స్ యూత్ ఆధ్వర్యంలో కుంకుమార్చన, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

రుద్రంగి: రుద్రంగి మండల కేంద్రంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గణేష్ మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు. మాజీ జడ్పీటీసీ గట్ల మీనయ్య, మాజి సర్పంచ్ ప్రభలత మనోహర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని వినాయకున్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా పలు గ్రామాల్లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కచ్చకాయల ఎల్లయ్య పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



సన్మానిస్తున్న సభ్యులు

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : జిల్లా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ నాయకులు గౌడ సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను ఘనంగా సన్మానించారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం చేనేత వస్త్ర వ్యాపార సంఘం భవనంలో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులను అందుకున్న పాకాల శంకర్‌గౌడ్, కె శోభారాణి, అంతర్జాతీయ ఏషియన్ క్రిమినాలజి సదస్సుకు ఎంపికైన న్యాయవాది చెక్కిళ్ల మహేష్‌గౌడ్, న్యాయవాది తిరుమలగౌడ్, పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు, గోప గౌరవ సలహాదారులు గుగ్గిళ్ల జగన్‌గౌడ్, బుర్ర వెంకటేశంగౌడ్‌ను గోప జిల్లా నాయకులు సన్మానించారు. గోప జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి అంజాగౌడ్, బుర్ర శ్రీనివాస్‌గౌ, బుర్ర కృష్ణప్రసాద్‌గౌడ్, రాజుగౌడ్, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణగౌడ్, కోశాధికారి బాలాగౌడ్, పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని శుక్రవారం సిరిసిల్ల పట్టణ పర్యటనకు వచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎదురుగట్ల మమత, ఉపాధ్యక్షురాలు ఓరగంటి శ్యామల, పద్మ, నాగలక్ష్మి, సభ్యులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కృష్ణయ్య వర్ధంతి

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌లోని సీపీఐ(ఎంఎల్) జిల్లా కార్యాలయంలో శుక్రవారం సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యుడు, సిరిసిల్ల నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీ కృష్ణయ్య వర్ధంతిని నిర్వహించారు. కృష్ణయ్య చిత్రపటానికి నాయకులు పూలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం కేంద్ర కార్యదర్శి ఏచూరి సీతారాం మరణంపై సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకుడు భావనం రవీందర్ మాట్లాడారు. 1989 నుంచి 1994 వరకు సిరిసిల్ల శాసన సభ్యుడిగా కృష్ణయ్య పని చేశారని, ప్రజల మన్ననలను పొందారని అన్నారు. ఏఐఎఫ్టీయూ(న్యూ) రాష్ట్ర కార్యవర్గం సభ్యుడు సోమిశెట్టి దశరథం మాట్లాడుతూ నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలానికి చెందిన కృష్ణయ్య సిరిసిల్ల ప్రజల ఆకాంక్ష మేరకే ఇక్కడ ఎమ్మెల్యేగా పోటీ చేశారన్నారు. కార్యక్రమంలో ఎర్రజెండా బీడీ కార్మిక సంఘం నాయకులు మచ్చ అనసూర్య, జక్కని త్రివేణి, సిరిపురం పద్మక్క, రాపోలు సరస్వతి, తస్నీరు ఈశ్వరయ్య నూతి విజయ, ఎర్రజెండా పవర్‌లూం కార్మిక సంఘం నాయకులు బొద్దుల శ్రీహరి ఆకలి సత్యయ్య, తడక రాములు, వేముల రాజేశం, గుజ్జ దేవదాస్, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ బీమా అర్హత వయస్సు పెంపు హర్షణీయం

సిరిసిల్ల టౌన్, సెప్టెంబరు 13 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆయుష్మాన్ బీమా పథకంలో అర్హుల వయస్సు 70 సంవత్సరాలకు పెంచడం హర్షనీయమని సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఆర్థిక పరిమితులు లేకుండా 70 సంవత్సరాలు దాటిన వారందరికీ ఆయుష్మాన్ బీమా పథకం కింద రూ.5 లక్షల వైద్య సదుపాయం కల్పించడం అభినందనీయమన్నారు. 60 సంవత్సరాలు దాటిన వారందరికీ కేంద్ర ప్రభుత్వం రైలు చార్జీలలో 50 శాతం రాయితీ ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చేపూరి బుచ్చయ్య ప్రధాన కార్యదర్శి జనపాల శంకరయ్య, కోశాధికారి దొంత దేవదాస్, సహాయ కార్యదర్శి జ్ఞానోబా, నాయకులు పుల్లూరి మల్లేశం, ఏనుగుల ఎల్లయ్య, శ్రీగాద మైసయ్య, ఇరుకుల్ల బాస్కర్ పాల్గొన్నారు.

అన్నపూర్ణ రిజర్వాయర్‌కు కొనసాగుతున్న ఎత్తిపోతలు

ఇల్లంతకుంట, సెప్టెంబరు 13: ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామ సమీపంలోని అన్నపూర్ణ రిజర్వాయర్‌కు నీటి ఎత్తిపోలు కొనసాగుతున్నాయి. 3.5 టీఎంసీ సామర్థ్యం ఉన్న అన్నపూర్ణ రిజర్వాయర్‌లో ప్రస్తుతం 2.60 టీఎంసీలకు చేరుకున్నాయి. మధ్యమానేరు ద్వారా వచ్చిన 6400 క్యూసెక్కుల నీటిని రెండు పంపుల ద్వారా ఎత్తిపోస్తున్నారు. ఎగువన ఉన్న రంగనాయకసా గర్‌కు 6,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

అధికారం కోల్పోయిన తర్వాత అరెస్టులు గుర్తుకొచ్చాయా?

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రతి పక్షాల నాయకులను అరెస్ట్ చేస్తే గుర్తుకు రానిది.. అధికారం కోల్పోతే గుర్తుకొచ్చా యా? అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ప్రశ్నించారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో బీఆర్ఎస్ నిరంకుశ పాల నను సాగించిందన్నారు. గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు పట్టం క ట్టారన్నారు. ప్రజా పాలనను సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై అర్థరహిత ఆరోపణలు మానుకోవాలన్నారు. నాయకులు లక్ష్మారెడ్డి, గౌస్, బాబు, బాల్ రెడ్డి, రాంరెడ్డి, నరేందర్, రాజ్‌కుమార్, మహబూబ్ పాల్గొన్నారు.

ఎస్జీటీలపై వివక్ష సరి కాదు

ఇల్లంతకుంట, సెప్టెంబరు 13: ఎస్జీటీ ఉపాధ్యాయులపై వివక్ష చూపెట్టడం సరైనది కాదని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దుమాల రమానాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఇల్లంతకుంటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. బీఈడీ అర్హత కలిగిన ఎస్జీటీ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సంఘ నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ



బహుమతి అందజేస్తున్న ప్రభుత్వ విప్

వేములవాడ, సెప్టెంబర్ 13 : వేములవాడ అర్బన్ మం డల పరిధిలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలలో విజేతలకు వేము లవాడ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డి విభాగాలలో పోటీలు నిర్వహించగా శుక్రవారం నిర్వహిం చిన బహుమతుల ప్రధాన ఉత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, పుల్కం రాజు పాల్గొన్నారు.

ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

ముస్తాబాద్, సెప్టెంబరు 13 : మండలంలోని పోతుగల్ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీ ఎఫ్ క్రీడలు శుక్రవారం ముగిశాయి. కస్తూర్బా విద్యార్థి నులు ఖోఖోలో మొదటి బహుమతి, కబడ్డీలో సీనియర్స్ విభాగంలో విన్నర్‌గా నిలిచారు. షాట్‌పుట్ సీనియర్స్ విభాగంలో బహుమతిని గెలుచుకున్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యం

బోయినపల్లి, సెప్టెంబరు 13: రైతులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే సెస్ లక్ష్యమని బోయినపల్లి సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ అన్నారు. మండలంలోని కొత్తపేటలో వ్యవసాయ పంపు సెట్లకు అధిక లోడ్ కావడంతో రైతుల విజ్ఞప్తి మేరకు 100 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి శుక్రవారం ప్రారంభించినట్లు సెస్ డైరెక్టర్ కొట్టెపల్లి సుధాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్ మానేరు ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో

బోయినపల్లి, సెప్టెంబరు 13: శ్రీరాజరాజేశ్వర (మిడ్ మానేరు) ప్రాజెక్టులోకి ఎస్సారెస్పీ నుంచి వరద కాలువ ద్వారా 13120 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతు ండగా, అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 6400 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 318 మీటర్లకు ప్రస్తుతం 317 మీటర్లు ఉండగా, నీటి నిల్వ సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 24.99 టీఎంసీల మేరకు చేరుకొంది.

సీఎంఆర్ఎఫ్ చెక్కుపంపిణీ

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 13 : సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని 9వ వార్డు పెద్దూర్ గ్రామానికి చెందిన వాగుముడి శారద మహేష్‌కు ముఖ్యమంత్రి సహాయ నిధినుంచి రూ.15వేల చెక్కు మంజూరు కావడంతో శుక్రవారం వార్డు కౌన్సిలర్ లింగంపల్లి సత్యనారాయణ అందజేశారు. బీఆర్ఎస్ 9వ వార్డు అధ్యక్షుడు షేక్‌అలీ, మాజీ ఉపసర్పంచ్ ఆదిపెల్లి నారాయణగౌడ్, సూర సాయ్య బాస్కర్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదుతో ఓటు బ్యాంక్

సిరిసిల్ల రూరల్, సెప్టెంబరు 13: భారతీయ పార్టీ సభ్యత్వాలను ఎంత పెంచితే అంత ఓటు బ్యాంక్ పెరుగడంతోపాటు జరగబోయె స్థానిక సంస్థల ఎన్నికలకు ఉపయోగప డుతుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు, జిల్లా ఇన్‌చార్జి మీసాల చంద్రయ్య అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని ఓఫంక్షన్ హాల్‌లో శుక్రవారం సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజక వర్గాల బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ అధ్వర్యంలో చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో చంద్రయ్య మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీలోగా సభ్యత్వ నమోదు పూర్తి చేయా లన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీని అదరించి ఓట్లు వేయడంతో కరీంనగర్ ఎంపీగా బండి సంజయ్‌కుమార్ రెండోసారి ఎంపీగా గెలుపొందారని, కేంద్రహోంశాఖ సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని అన్నారు. అదే మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికలల్లో ప్రజలు బీజేపీని అదరించేందుకు సభ్యత్వ నమోదు చేయించాలన్నారు. బీజేపీ వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి చెన్నమనేని వికాస్‌రావు,



సభ్యత్వాలను అందిస్తున్న నాయకులు

జిల్లా ప్రధాన కార్యదర్శులు రెడ్డబోయిన గోపీ, రేగుల మల్లికార్జున్, కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీనర్ ఆడెపు రవీందర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్రం మహేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గరిపెల్లి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ రూరల్: బీజేపీ మండల కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి ప్రారంభించారు. మండల ప్రధాన కార్యదర్శులు చెట్టిపల్లి రవికిషోర్, బూరుపల్లి పరమేష్, కార్యదర్శి గోపు ప్రవీణ్, మంద రాజేందర్, గొల్లపల్లి వెంకటేష్, గుడిసె రమేష్, సమోజీ గౌడమ్ పాల్గొన్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీఆర్ఎస్ కుట్ర

ముస్తాబాద్, సెప్టెంబరు 13 : ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే బీఆర్ఎస్ కుట్రలు పన్నుతోందని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కనమేని చక్రధర్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఉద్యమంలో తెలంగాణ వాదు లపై రాళ్ల విసిరిన ద్రోహి కౌశిక్‌రెడ్డి అని, ప్రజలను తప్పుదోవ పట్టించి గెలిచిన కౌశిక్‌రెడ్డికి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు లేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్ మన్ననలను పొందడానికి చేసే చిల్లర మల్లర వేశాలను ప్రజలు గమని స్తున్నారని విమర్శించారు. ప్రజల్లో కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను ఓర్వలేక బీఆర్ఎస్ రాద్ధాం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పాలనలో అవినీతి పేరుకు పోయిందని



సమావేశంలో మాట్లాడుతున్న కనమేని చక్రధర్‌రెడ్డి

ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు గుండం నర్సయ్య, మాజీ ఎఎంసీ ఛైర్మన్ అంజనేయరావు, మాజీ సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ కలకొండ కిషన్‌రావు, పట్టణ అధ్యక్షుడు గజ్జెల రాజు, మాజీ ఎంపీటీసీ గుండెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భావితరాలకు స్ఫూర్తినిచ్చేందుకు వారోత్సవాలు

చందుర్తి, సెప్టెంబరు 13: భావితరాలకు స్ఫూర్తిని నింపేందుకే తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తు న్నామని సీపీఐ నాయకుడు కడారి రాములు అన్నారు. మండలంలోని బండపెల్లిలో తెలం గాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా అమరుడు కామ్రేడ్ గడ్డం తిరుపతి రెడ్డికి శుక్రవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర పిలుపులో భాగంగా నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు చేసి అశువులు బాసిన అమరవీరుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకుంటూ భావి తరాలకు ఆ స్ఫూర్తిని తెలిపేందుకు స్థూపాల వద్ద నివాళులు అర్పిస్తున్నట్లు చెప్పారు. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణాకు



నివాళులు అర్పిస్తున్న నాయకులు

మాత్రం నిజాం నవాబుతో రాలేద న్నారు. 3వేల గ్రామాలు విముక్తం చేసి, 4500 మంది ప్రాణాలు అర్పించారన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ, వేణు, అనసూర్య గాజుల పోశెట్టి, కొకపేట శాంతక్క, కట్కం మల్లేశం, గడ్డం లచ్చిరెడ్డి, కుమ్మరి చిరంజీవి, కుమ్మరి సాయి, కోసారపు ప్రభాకర్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి
- ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల క్రైం, సెప్టెంబరు 13: గణేశ్ నిమర్జన ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం రాత్రి సిరిసిల్ల పట్టణంలోని పలు గణేశ్ మండపాలను ఆయన పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిర్వాహకులు చూసుకోవాలన్నారు. శోభాయాత్రలో డీజేలను ఏర్పాటు చేయరాదన్నారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు, సలహాలు తప్పక పాటించాలన్నారు. గొడవలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. శాంతియుత వాతావరణంలో శోభాయాత్ర జరిగేలా పోలీసులకు సహకరించాలన్నారు. నిర్దేశించిన సమయానికి నిమర్జనం పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, టౌన్ సీఐ కృష్ణ పాల్గొన్నారు.

శ్రీగాధవాసికి డాక్టరేట్

గంభీరావుపేట, సెప్టెంబరు 13 : గంభీరావుపేట మండలం శ్రీ గాధ గ్రామానికి చెందిన వేముల కాషాగౌడ్‌కు తెలంగాణ యూనివర్సిటీ ఎకనామిక్స్ విభాగంలో శుక్రవారం డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. ప్రొఫెసర్ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సహ కార సంఘాల సమస్యలు.. రాజన్న సిరిసిల్ల జిల్లా భవిష్యత్ అవకాశాలు అనే అంశంపై వేముల కాషాగౌడ్ పరిశోధన చేశారు. కార్యక్రమంలో డాక్టర్ పున్నయ్య, డాక్టర్ పాత నాగ రాజు, డాక్టర్ సంపత్, డాక్టర్ స్వప్న ఉన్నారు.

పీఆర్‌టీయూటీఎస్ మండల కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట, సెప్టెంబరు 13: పీఆర్‌టీయూటీఎస్ ఎల్లారెడ్డి పేట మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకు న్నారు. మండల అధ్యక్షుడిగా గరుగుల కృష్ణహరి, ప్రధాన కార్యదర్శిగా భగవాన్, అసోసియేట్ అధ్యక్షుడిగా ఆనంద్, ఉపాధ్యక్షులుగా తిరుపతి, మల్లారెడ్డి, కార్యదర్శులుగా జయరాం, షఫీ, మహిళా విభాగం అధ్యక్షురాలిగా త్రివేణి, కార్యదర్శులుగా కల్పన, ఉదయశ్రీలు ఎన్నికయ్యారు. కార్యక్ర మంలో ఆ సంఘం జిల్లా నాయకులు ఆనంద్, బాబు, ప్రభాకర్, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను వేధించినవారిపై చర్యలు తీసుకోవాలి

తంగళ్లపల్లి, సెప్టెంబరు 13: తంగళ్లపల్లి మండలం ఇందిరమ్మకాలనీలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల లోని విద్యార్థినులను వేధింపులకు గురి చేసిన పీఈటీపైనా, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పైనా చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా నాయకులు ఆర్డీవోకు శుక్ర వారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు అంగిడి కుమార్ మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

బదిలీపై వెళ్లిన తహసీల్దార్‌ను విచారిస్తున్న పోలీసులు

చందుర్తి, సెప్టెంబరు 13: చందుర్తి మండల తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్లిన నరేష్‌ను శుక్రవారం చందుర్తి పోలీసులు విచారిస్తున్నారు. చందుర్తి తహసీల్దార్‌గా పనిచేసిన సమయంలో నరేష్ మండలంలోని అనంతపల్లికి చెందిన భూ వివాదంలో కోర్టు ఆదేశాల మేరకు చందుర్తి పోలీసులు విచారణ జరుపుతున్నారు.



సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నేతలు

బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు

సిరిసిల్ల, సెప్టెంబరు 13 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే సమావేశానికి వెళ్తున్నారనే సమాచారం మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతి నిధులు ముందస్తు అరెస్టులు చేశారు. శుక్రవారం ఉదయమే సిరిసిల్లలో పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ జిందం కళాచక్రపాణిని గృహనిర్బంధం చేశారు. ఆ తరువాత పోలీస్ స్టేషనకు తరలించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లను అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో టెక్స్‌టైల్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, అన్నారం శ్రీనివాస్, పోచవేని ఎల్లయ్య, గుండ్లపల్లి పూర్ణచందర్, దిడ్డిరాజు, దార్ల సందీప్ సబ్బని హరీష్, వెంగళశ్రీనివాస్, తుమ్మ రాజు, మ్యాన రవి, పోరండ్ల రమేష్‌లు ఉన్నారు. ఎల్లారెడ్డిపేటలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, మండలాల్లో మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులను అరెస్ట్ చేశారు. సిరిసిల్లలో చేనేత చౌక్ వద్ద అరికెపూడి గాంధీపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు ధర్నా నిర్వహించారు. అరెస్టం ఐన వారు సిరిసిల్ల పోలీస్ స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీలో నే ఉంటూ పార్టీవాడినని చెప్పుకుంటూ అధికార పక్షమైన కాంగ్రెస్‌కు తొత్తుగా వ్యవహరిస్తూ ఆయన అనుచర వర్గంతో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డాన్ని నిరసన వ్యక్తం చేశారు. .

సిరిసిల్ల టౌన్: హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్వీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణం నేతన్న చౌక్ వద్ద చేతులను తాళ్లతో కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవిగౌడ్ మాట్లాడారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. కౌశికర్‌రెడ్డి ఇంటిపై జరిగిన దాడితో తెలంగాణ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా లేదా అన్న అనుమానాలు తలెత్తుతున్నాయన్నారు. పోలీసుల సహాయంతో కౌశికరెడ్డిని గృహ నిర్బంధంలో ఉంచారని, అరికెపూడి గాంధీ గూండాలతో వచ్చి హత్యాయత్నానికి పాల్పడ్డాడని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన ఎమ్మెల్యేలపైన న్యాయపోరాటం చేస్తున్న కౌశిక్‌రెడ్డిని ప్రభుత్వం టార్గెట్ చేసిందన్నారు. కౌశిక్‌రెడ్డికి ఏదైనా జరిగితే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులు కౌశిక్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే తీవ్రపరిణా మాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అన్నారు. మట్టె శ్రీనివాస్, కోడం వెంకటేశ్, వావిలాల సాయి, శ్రీనివాస్, వంశీ, రోహిత్, సాయి హర్షిత్ పాల్గొన్నారు.

ప్రజాపాలన కాదు. అరాచక పాలన

ఎల్లారెడ్డిపేట: రాష్ట్రంలో ప్రజా పాలనను సాగిస్తున్నామని పేర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక పాలనను కొనసాగిస్తోందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య ఆరోపించారు. సైబరాబాద్ సీపీ కార్యాలయ ముట్టడి పిలుపు నేపథ్యంలో ఎల్లారెడ్డిపేట పోలీసులు శుక్రవారం అప్రమత్తమయ్యారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యేలను అరెస్ట్ చేసి ప్రజాస్వామాన్ని అపహస్యం చేస్తున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తుందన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అరకపూడి గాంధీ దాడి చేయడం సరికాదన్నారు. అక్రమ అరెస్టులు అన్యాయమన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సెస్ డైరెక్టర్ కృష్ణహరి, ప్యాక్స్ చైర్మన్ కృష్ణారెడ్డి, నాయకులు ఉన్నారు.

ఇల్లంతకుంట: బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఎమ్మెల్యేలు కౌశిక్‌రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య ఏర్పడిన వివాదం నేపథ్యంలో శాంతిభద్రతలకు భంగం కలిగే అవకాశం ఉందనే సమా చారం మేరకు అదుపులోకి తీసుకున్నారు. మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్‌గౌడ్, యువత మండల అధ్యక్షుడు బర్ర సూర్యగౌడ్ తదితరులు ఉన్నారు.

గంభీరావుపేట: గంభీరావుపేటలో అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ నేతలు కండించారు. పోలీస్‌లు శుక్రవారం తెల్లవారు జామున తమను అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాపగారి వెంక టస్వామి. మండల ప్రధాన కార్యదర్శి రాజు, మండల యూత్ అధ్యక్షుడు రత్నాకర్, ప్రధాన కార్యదర్శి భిక్షపతి, మాజీ ఎంపీటీసీ స్వామి ఉన్నారు.

తంగళ్లపల్లి : తంగళ్లపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు మందస్తు ఆరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకర్ రాజన్న, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య మాజీ జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. స్థానిక పోలీసుల కళ్లుగప్పి హైదరబాద్ తరలి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులను హైదరబాద్‌లో అరికెపూడి గాంధీ ఇంటి సమీపంలో పోలీసులు అరెస్ట్ చేశారు.

చందుర్తి: మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను పోలీసులు అక్రమ, హౌస్ అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పిలుపు మేరకు ఆందోళన చేపట్టనున్న నేపథ్యంలో బిఆర్ఎస్ నాయకులను వారి ఇండ్లలోకి శుక్రవారం ఉదయం వెళ్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి చందుర్తి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో మందల అబ్రహం, దుమ్ము ఆనంద్, భైరగోని రమేష్, బత్తుల కమలాకర్,ఉన్నారు.



ఎల్లారెడ్డిపేటలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆగయ్య